



నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784.




ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 18 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజీలు : 8, వెల రూ. 4, /- గురువారం - 19 - జూన్ - 2025

### కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు...
## రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి




తన వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారన్న షర్మిల

ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్య




## రేవంత్ రెడ్డి ఆ పని చేస్తేనే నామినేషన్లు వేయనిస్తాం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న కవిత
- బీసీ రిజర్వేషన్లకు రేవంత్ అనుమతి తీసుకురావాలని డిమాండ్
- మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని సూచన

## జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన

ఏఐ రూపొందించిన కంటెంట్‌కు వాటర్‌మార్క్ ఉండాలని సూచన

ఏఐ సమస్యల పరిష్కారానికి ప్రపంచస్థాయి పాలన అవశ్యమని ఉద్ఘాటన




పునరుత్పాదక ఇంధన వనరులతోనే సాంకేతికత ఆధారిత సమాజ నిర్మాణం సాధ్యమని వెల్లడి

భారత్ టెక్నాలజీని ప్రజలకు చేరువ చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని వివరణ

# గోదావరి - బనకచర్లకు ఆనాడే అంకురార్పణ జరిగింది

### రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదు


రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారు

తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం

“21-9-2016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది



హైదరాబాద్: 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారు.. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం




రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారు

### తెలంగాణ రైతుల ప్రయోజనాలకు
## ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఉత్తమ్ కుమార్‌రెడ్డి

గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి
## ఫీజిబులిటీ నివేదిక సమర్పించింది



“గోదావరి-బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నాం

హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, మిగతా..2లో

## భారత్-పాక్ ఒప్పందంలో మీ ప్రమేయం లేదు: ట్రంప్‌తో మోదీ స్పష్టం

‘జీ7 శిఖరాగ్ర సదస్సు అనుబంధంగా ప్రధాని మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ




ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత ట్రంప్.. మోదీకి ఫోన్ చేసి సంతాపం

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో అండగా ఉంటామన్నారు






## హైదరాబాద్‌లో గూగుల్ సంస్థకు మా ‘వాళ్లే’ పోటీ!

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వెల్లడి

నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్న సీఎం

**2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి**

హైదరాబాద్: హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ మిగతా..2లో




## ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్: పవన్ కళ్యాణ్

ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం

ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్

రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి
## చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

కేంద్రమంత్రి పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్

రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని పాశ్వాన్ హామీ

‘యువగళం’ పుస్తకాన్ని చిరాగ్ పాశ్వాన్‌కు అందించిన లోకేశ్




అమరావతి: పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి మిగతా..2లో










## బ్రిటన్ మాజీ ప్రధానితో భేటీ కానున్న రేవంత్ రెడ్డి

ఢిల్లీకి పయనమవుతున్న రేవంత్ రెడ్డి

రెండు రోజుల పాటు ఢిల్లీలో బిజీగా గడపనున్న సీఎం

పెట్టుబడులే లక్ష్యంగా టోనీ బ్లెయిర్ తో చర్చలు

## రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలి పెనుమండ్ల అంజయ్య డిమాండ్ డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్ ( జూన్ 18):.భూభారతి రెవెన్యూ సదస్సులో నాలుగు గ్రామాల 800 రైతుల 2500 ఎకరాల భూమి నిషేధిత జాబితా నుండి తొలగించాలని కురుమిద్ద గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలో కురుమిద్దం, ధర్మానగూడ గ్రామాలలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ తాసిల్దారు కీర్తి సాగర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మానగూడలో వెట్టి చాకిరి విముక్తి కింద పదిమంది రైతులకు గవర్నర్ పేరుతో పట్టాలు ఇచ్చారని తెలిపారు. గవర్నర్ పేరు ఉండటం వలన రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తించకపోవడంతో రైతుల పేరు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేసి గవర్నర్ పేరును రద్దు చేయించడం జరిగిందన్నారు. భూభారతిలోనైనా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు 40 సంవత్సరాల క్రితం దళితులు భూస్వాముల దగ్గర కొనుగోలు చేశారు. కానీ రైతుల పేర్లు రికార్డులు 30 సంవత్సరాలు పట్టాకాలంలో ఉన్నారు. ప్రభుత్వం రెవెన్యూ అధికారులు పరిశీలించి సాదాబై నామాలు పట్టాలు చేసి రైతులకు న్యాయం చేయాలని అధికారులు కోరారు. ఫార్మా గ్రామాలలో రైతులు ఫార్మా కు భూమి ఇవ్వమని నిరాకరించారు. ప్రభుత్వం రైతుల అంగీకారం లేకుండా వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం వారు తప్పు పట్టారు. రైతులు డబ్బులు తీసుకోకుండా మేము భూములు ఇవ్వమని రెవిన్యూ అధికారులతో తేల్చి చెప్పారు. రైతుబంధు, రైతు బీమా పథకాలు వర్తించేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీమన్నారాయణ, మాజీ సర్పంచ్ మండల బాషయ్య, సిపిఎం ఎం బాలరాజ్, పి రమేష్, ఎం సురేష్, డి మల్లేష్, ఎం రాములు, పి సత్యనారాయణ, రవీంద్ర, ఎన్ సత్తయ్య, ఎం సత్తయ్య, రామారావు, నందీశ్వర్, జె వెంకటేష్, చెన్నయ్య, అనసూయ ,అంజిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా శాంత కుమారి ఎంపిక




యాచారం సూర్య న్యూస్ ( జూన్ 18):. మండల పరిధిలో గునుగల్ గ్రామానికి చెందిన బీఎస్పీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కంబాలపల్లి శాంత కుమారుని నియమించారు. బుధవారం బి ఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె పేద ప్రజల కోసం , ప్రజా సమస్యల పైన, దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానో తెలిపారు. భవిష్యత్తులో బీఎస్పీ పార్టీ బలోపేతంపై కృషి చేస్తానని తెలిపారు. పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు పైన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన రైతులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి యాచారం తహసిల్దార్ అయ్యప్ప కు వినతి పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్ ( జూన్ 18):. అర్హులైన రైతులందరికీ రైతుబంధు, రైతు బీమా పథకాలు వర్తించేలా చేయాలని యాచారం తహసిల్దార్ అయ్యప్ప కు వినతి పత్రం రైతులు అందించారు. బుధవారం మండల పరిధిలో కురుమిద్ద గ్రామములో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవిన్యూ సదస్సును బహిష్కరించాలని కొద్దిసేపు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. తర్వాత ఫార్మసిటీ భూములకు ఆరు నెలల్లో రైతు భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వని ఎడల ఆందోళన చేస్తామని తాసిల్దార్ అయ్యప్పకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

### డి ఆర్ డి ఓ పి డి. శేఖర్ రెడ్డి.



చింతపల్లి, ప్రభాత సూర్య జూన్ 18 : మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలు మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని డి ఆర్ డి ఓ పి డి. వై.శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని మహిళా అభివృద్ధి సంఘ కార్యాలయంలో గ్రామ సంఘ నూతన పాలకవర్గం పదాధికారుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహిళా సంఘాలతో చర్చించారు. మహిళలు గ్రామాలలోని సంఘ బంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఆర్థికంగా మరింత ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం చేపట్టే పథకాలను కూడా ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రయాణింప చేసేందుకు మహిళలకు మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మరింత చేయూతను అందించేందుకు ముందుకు వెళుతుందన్నారు. ప్రతి ఒక్కరు సంఘంలో తీసుకున్న రుణాన్ని ఎప్పటికప్పుడు బ్యాంకులకు చెల్లిస్తూ సహకరించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా మహిళా సంఘాల సభ్యులు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం మునుముందు మహిళా సంఘాలకు ఆర్థిక సహకారం అందించేందుకు కృషి చేస్తుందన్నారు.ఈ సందర్భంగా పదాధికారుల సలహాలు సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం. విజయలక్ష్మి, సిసిఎస్, సీఆర్పీలు, వివోవో బి, మహిళా సంఘం సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## దండు మైలారం గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్



ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య జూన్ 18 దండుమైలారం గ్రామ పంచాయతీ కి రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వి. సురేష్ మోహన్ మంగళవారం సందర్శించినారు . గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసినారు.పంచాయతీ కార్యదర్శికి సలహాలు సూచనలు తెలియజేసారు. క్రమం తప్పకుండా ఇంటి పన్నులను వసూలు చేసి ట్రెజరీ లో జమ చేయాలని సూచించినారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేయాలని , ఇపుడు వర్ష కాలం అయినందున వీధులను, మురికి



కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేసి వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించినారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వాటర్ సప్లయ్ నిర్విరామముగా చేయాలని, క్రమం తప్పకుండా వాటర్ ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ నిర్వహిస్తునటువంటి నర్సరీని సందర్శించి మొక్కల పెరుగుదలను ప్రశంశించారు. ఈ సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగముగా మొక్కలు నాటవలసిన ప్రదేశంలో గుంతల పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసినారు. డంపింగ్ యార్డును కూడా సందర్శించి సెగరిగేషన్ సరిగా లేదని ఇంకా బాగా చేయాలని తెలిపారు. ఇంటింటికీ సెగరిగేషన్ గురుంచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ అధికారి ఎస్. రఘు,పంచాయతీ కార్యదర్శి పి. శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదార స్వభావం.. చదువులకు ప్రోత్సాహం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన నవపేట్ రవీందర్ గౌడ్



నందిగామ ప్రభాత సూర్య (జూన్ 18): చదువుతోనే అన్ని సాధ్యమని, బాగ చదివి బంగారు బాటలో పయనించాలని రంగాపూర్ కాంగ్రెస్ సీనియర్ నేత నవపేట్ రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తన సొంత ఖర్చులు వెచ్చించి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. చిన్నారి బాలబాలికలకు నోటు పుస్తకాలు పంపిణీ చేసి చదువులను ప్రోత్సహిస్తున్న నవపేట్ రవీందర్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నవపేట శేఖర్ గౌడ్, జింకలు జంగయ్య, వెంకటేష్, తోట మైపాల్, తోట కేశవులు, అవినాష్, ఆవుల సురేష్, ప్రధానోపాధ్యాయులు సుశీల, ఉపాధ్యాయురాలు ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఇబ్రహీంపట్నం విద్యుత్తు ఏ. ఈ అఖిలేష్.



ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య జూన్ 18: ఇబ్రహీంపట్నంలో నేడు విద్యుత్ వినియోగదారులకు కొంత సమయం ఇబ్బంది కలగనుందని ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏ.ఈ అఖిలేష్ తెలిపారు.నేడు అనగా 19 వ తేదీ గురువారం కరెంటు తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు సబ్ స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా 11 కెవి పోచమ్మ బస్తీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుంది. కావున ఓల్డ్ బస్టాండ్, పోచమ్మ బస్తీ, గవర్నమెంట్ హాస్పిటల్, తహసిల్దార్ కార్యాలయం, నగరపంచాయతీ కార్యాలయం తదితర ప్రదేశాలలో కరెంటు నిలిపివేయబడును. కావున కమర్షియల్ , గృహ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏఈ కోరారు.

## రైతన్నలకు రైతు భరోసాను అందించాలి మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య జూన్ 18 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల రైతులకు ఏ ఒక్కరికి కూడ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్ రెడ్డి అన్నారు. ఔటర్ రింగురోడ్డుకు అనుకుని ఉన్న గ్రామాలలో వ్యవసాయం సాగు చేసేవారు రైతులు కాదా అని ఆయన ప్రశ్నించారు. కష్టపడి వ్యవసాయం సాగు చేసే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సీజన్ ప్రారంభంలోనే అడగక ముందే డబ్బులు అకౌంట్‌లో వేసి రైతులను ఆదుకుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేస్తామని ఇచ్చిన హామీని నేరవేర్చడం లేదని ఆయన మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ బేస్మెంట్ లెవెల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.




రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ప్రభాత సూర్య జూన్ 18 : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా గ్రౌండింగ్, బేస్మెంట్ లెవెల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వాటికి బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు గ్రామ, మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం పై, వనమహోత్సవం కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 56.33% ఇండ్ల గ్రౌండింగ్ అయ్యాయని, 43% ఇంకా కావలసి ఉందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జూన్ 25 వరకు ఎలాంటి ఇండ్లు పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అతి బీద కుటుంబం మహిళకు బ్యాంక్ లింక్ రుణాలు మంజూరు



చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి అయిన 15 రోజులలో రెంటల్ లెవెల్ కు వెళ్లే విధంగా పనిచేయాలని తెలిపారు.

ఈనెల 25 లోపు ఇంకా ప్రారంభించని ఇండ్ల జాబితాను రద్దుచేసి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇప్పటి వరకు తక్కువ గ్రౌండ్ చూపించిన మొయినాబాద్, నార్సింగ్ ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల మున్సిపాలిటీల అధికారులను వెంటనే చేయించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఇసుకకు సంబంధించి అందుబాటులో ఉన్న ఇసుకను ఎక్కడి నుంచైనా తీసుకోవచ్చు అని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ మున్సిపల్ పరిధిలో ఈనెల 20 నుండి 28 వరకు పారిశుద్ధం పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైన్లు క్లీన్ చేయించి రోడ్లకు ఇరువైపుల పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తాగునీరు కలుషితం కాకుండా లీకేజీ లేకుండా చూడాలని గ్రామపంచాయతీ మున్సిపల్ లలో అన్ని గుంతలు కల్వర్టులు పూడ్చాలని గ్రామాలలో వీధి దీపాలు లేని ప్రాంతాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని ఈ విషయంపై పెద్ద ఎత్తున స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీన్ని పరిశీలించుటకు జులై 1 2 3 తేదీల్లో గ్రామాలకు మున్సిపాలిటీలకు ఆడిట్ టీమ్లు సందర్శించి పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ డ్రైవ్ లో సరిగా పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వన మహోత్సవం పై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు పని చేయాలని సూచించారు. మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని, గుంతలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మొక్కలు నర్సీలలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు, డిపిఓ సురేష్ మోహన్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి కేషరామ్, పిడి హౌసింగ్ హనుమంతు నాయక్, గ్రామీణ అభివృద్ధి శాఖ పిడి శ్రీలత మెప్మా పిడి మల్లీశ్వరి, డిఈఓ సుశీందర్రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు: కెటిఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ హయాంలో సెటిల్మెంట్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్ లో దూరి పోలీసులు సెటిల్మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నేత భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి కర్కబోయిన కుంటయ్య కుటుంబాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇవాళ సిరిసిల్లలో పరామర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఏం చెబితే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు. మొన్న ఎసిబి విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి తన మనసు కకావికలమైందన్నారు. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదోదో ఊహించుకుంటారని, బయటికి గంభీరంగా కనిపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్ధత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అని కెటిఆర్ స్పష్టం చేశారు. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు కుంటయ్యకి జరిగింది రేపు మరొకరికి జరిగే అవకాశం ఉందని, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని కెటిఆర్ ప్రార్థించారు.

## అమిత్ షాతో నారా లోకేష్ భేటీ



**అమరావతి,:** ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. ఇక, ఈ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. 25 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలతో పాటు.. తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు నారా లోకేష్.. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని.. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.. ఇక, అంతకుముందు, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరాను. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పగా, ఉపరాష్ట్రపతి ధన్కర్ గారు స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని వివరించాను. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకున్నానని చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకుని పోరాడానని ధన్కర్ తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశాను అని ట్వీట్ చేశారు మంత్రి నారా లోకేష్..

## ఎన్ని కుయుక్తులు పన్నినా..
## జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరు!



**అమరావతి,:** రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం చెందిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జగ్గంపూడి రాజా అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేక పోలీసులు ఆంక్షలు విధించారని మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు పన్నినా.. జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరన్నారు. గతంలో ఎవరు ఇన్ని ఆంక్షలు పెట్టలేదని ఫైర్ అయ్యారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అవసరం వచ్చినప్పుడు సరైన గుణపాఠం చెబుతారు అని జగ్గంపూడి రాజా పేర్కొన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో మాజీ సీఎం వైఎస్ పర్యటిస్తున్నారు. అయితే ఈ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. జగన్ కాన్వాయ్‌తో పాటు మూడు వాహనాలు, వంద మందికి మాత్రమే పోలీసులు అనుమతిచ్చారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే జగ్గంపూడి రాజా మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం చెందింది. రాష్ట్రంలో వైఎస్ జగన్‌కు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేక పోలీసులు ఆంక్షలు పెట్టారు. ఎన్ని కుయుక్తులు పన్నినా జగన్ ప్రవాహాన్ని అడ్డుకోలేరు. గతంలో ఎవరు ఇన్ని ఆంక్షలు పెట్టలేదు. మీ పరామర్శలకు ఇన్ని ఆంక్షలు ఉన్నాయో ఓసారి గుర్తుచేసుకోండి' అని అన్నారు. 'కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సంక్షేమ పథకాలను తెప్ప తగలేశారు.సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం డబ్బులు ఏవి?. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఆందోళన చేస్తాం. వాలంటీర్లు నెత్తిన శఠగోపం పెట్టారు. ఎండీయూ వాహనాలను తొలగించి రేషన్ కోసం ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు' అని జగ్గంపూడి రాజా మండిపడ్డారు.

# తోక పేర్లతో మాయాజాలం..

ఐఐటీ, టెక్నో, ఒలంపియాడ్, ఇంటర్నేషనల్ పాఠశాలల పేరిటమోసం..

ప్రైవేటు స్కూళ్లా... " వ్యాపార కేంద్రాలా?"

పుస్తకాలు, యూనిఫామ్ల పేరిట దోపిడీ షురూ

విద్యా వ్యాపారంలో ప్రైవేటు స్కూళ్ల పెడధోరణులు


" అడ్డగోలుగా ఫీజుల వసూలు

" పాఠశాలల్లోనే యూనిఫామ్లు, పుస్తకాల విక్రయం

విద్యా హక్కు చట్టానికి తూట్లు

" లబోదిబోమంటున్న తల్లిదండ్రులు


ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు




(ప్రభాత సూర్య): విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోయింది. చదువుకునే రోజులు పోయి.. చదువుకొనే రోజులు వచ్చాయి. విద్యాసంస్థలు వ్యాపార దుకాణాలుగా మారిపోయాయి. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు పేదవాడి శ్రమ దోపిడీగా మారింది. ఒక పక్క ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందిస్తుంటే.. ప్రైవేట్ స్కూళ్ళల్లో మాత్రం రూ.5 వేల నుంచి రూ.15 వేలకు విక్రయిస్తున్నారు. వీటికి తోడు టై, బెల్ట్, షూ, యూనిఫాం అదనం! యూనిఫాంలు, పుస్తకాలు, ఇతర స్టేషనరీలను వారి నుండి మాత్రమే కొనుగోలు చేయడం తప్పనిసరి అని పాఠశాలలు పట్టుబడుతున్నాయని తల్లిదండ్రులు అంటున్నారు. ఈ పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు పడుతున్న తపనను ప్రైవేట్ స్కూల్స్ లాభ సాటిగా మార్చుకున్నాయి. వేలకు వేలు ఫీజులు గుంజుతూ.. మరో వైపు పుస్తకాల వ్యాపారం కూడా చేస్తూ.. అందిన కాడికి దోచుకుంటున్నా. విద్యాశాఖ మాత్రం కళ్ళు మూసుకొని కాలం వెళ్లదీస్తోంది. కొత్త వి ద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో, ప్రైవేట్ పాఠ శాలల్లో చదువుతున్న పిల్లల తల్లితండ్రులు పెరుగుతు న్న విద్యా ఖర్చులను తట్టుకోలేక పోతున్నారు. పాఠ శాలకు ప్రజాదరణ ఎంత ఎక్కువగా ఉంటే, ఖర్చుకూ డా అంత ఎక్కువగా ఉంటుంది. కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు పుస్తకాలకే రూ.5,000 నుండి రూ. 15,000 వరకు వసూలు చేస్తున్నారు. అవే పుస్తకాలు మార్కెట్ నుండి కొనుగోలు చేస్తే, ఈ పాఠశాల యాజమాన్యాలు వసూలు చేసే మొత్తంలో సగం కంటే తక్కువ ధరకే వా టిని పొందవచ్చు. కానీ, పాఠశాలలు యూనిఫాంలు, పుస్తకాలు, ఇతర స్టేషనరీలను వారి నుండి మాత్రమే కొ నుగోలు చేయడం తప్పనిసరి! ఫలితంగా ప్రైవేట్ స్కూ ల్స్ వ్యాపార కేంద్రాలుగా మారిపోవడంతో తల్లిదండ్రు లు అధిక మొత్తాలను చెల్లించాల్సివస్తుంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో, ప్రైవేట్ పాఠశా లల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు పెరిగిన విద్యా ఖర్చులతో తట్టుకోలేకపోతున్నారు. పాఠశాలకు సర ఫరా చేసే పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ, ఇతర సా మగ్రి ధరలను నిర్ణయించడానికి నిర్దిష్ట నిబంధనలు వి ధించాలని ఆందోళన చెందుతున్న తల్లితండ్రులు పట్టు బడుతున్నారు. కానీ, పాఠశాల యాజమాన్యం తమపి ల్లలను లక్ష్యంగా చేసుకుంటుందనే భయంతో ఏ తల్లి దండ్రులు కూడా ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉండ రు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి నిర్దిష్ట నియమంలే దని విద్యా శాఖ అధికారులు అంగీకరించడం గమనా ర్హం. అనుమతులు, గుర్తింపులు ఇచ్చేసమయంలో, పా ఠశాల యాజమాన్యాలు నియమాల పుస్తకాన్ని ఖచ్చి తంగా పాటించాలని ఆదేశించడం కాగితాలకే పరిమి తం అవుతున్నాయి. ఏదైనా నిర్దిష్ట ఫిర్యాదుఉంటే తప్పు, తప్పు చేసిన పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవడా నికి విద్యాశాఖ సిద్ధంగా లేదని ఆ శాఖ అధికారులే చెబుతున్నారు.

### తమ పిల్లల భవిష్యత్తు కోసం..

తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యా లు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మి షన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజు లంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తు న్న యాజమాన్యాలు.. మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకా లు, యూనిఫాం, షూ.. అంటూ అందినకాడికి దోచు కుంటున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పా ఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధం చి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఈవో కార్యా లయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు పుస్తకా లు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమ కూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొను గోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యా శాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. నిబం ధలకు విరుద్ధంగా యూనిఫాం,. టై, బెల్టు, బ్యాడ్జీ, షూ.. ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనం టూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో తప్పక అడిగిన డబ్బులు చెల్లించి షాపుల్లో మాదిరిగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని కొనుగోలు చేస్తున్నారు.




### వసతులున్న పాఠశాలెక్కడ!)

జిల్లాలో ఉన్న ప్రయివేటు పాఠశాలల్లో పూర్తి స్థాయి వసతులున్న పాఠశాలలను వేళ్లమీదే లెక్కపె ట్టవచ్చు. మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరి పడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇలా అరకొర వసతులతో నిర్వహిస్తు న్నా ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి వసూలు చె "స్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనం. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో నుంచి పదో తరగతి వరకు పాఠ్యపుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వర కు ఉన్నాయి. వీటికి అదనంగా నోటు పుస్తకాలు కొనుగో లు చేయాల్సి ఉంది. నోటు పుస్తకాల ఖర్చు గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉం ది. అయితే ప్రయివేటు బడులు ఇష్టానుసారం పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్కెజి, యుకెజిలకే రూ.5 వేలకుపైగా వసూలు చేస్తున్నాయి. పెద్దతరగతు లకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చే స్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారు లు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు.




### తోక పేర్లతో మాయాజాలం..

ఐఐటీ, టెక్నో, ఒలంపియాడ్, ఇంటర్నేషనల్ పాఠశాలల పేరిట మెరుగైన వసతులు ఉన్నాయని కలర్ కరపత్రాలని తయారుచేసి తల్లిదండ్రులను మాయ చేస్తున్నారు. ఎలాంటి అనుమతులూ పొందకుండానే పాఠశాలలు నిర్వహిస్తూ మౌలిక వసతులు లేకున్నా వేలల్లో డొనేషన్లు, ఫీజులు వసూలు చేస్తున్నారు. సేవా రంగమైన విద్యారంగాన్ని తమ అవసరాలకు వాడు కుంటున్నారు. క్రీడా మైదానాలు, ఫైర్ సెఫ్టీ, బస్సులకు ఫిట్నెస్ వంటివి లేకుండానే విద్యా వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

# భారత్‌కు పశ్చిమాసియా సెగ



ఉరుము ఉరిమి మంగలంమీద పడిన చందంగా ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య రగిలిన యుద్ధజ్వాలల ప్రభావం పరోక్షంగా భారత్‌పై పడే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇరాన్- ఒమన్ దేశాలను విభజిస్తూ, పర్షియన్ గల్ఫ్‌కు దారితీసే కీలకమైన హర్మూజ్ జలసంధికి యుద్ధం విస్తరించినట్లు తాజాగా ఆ ప్రాంతంలో మూడు నౌకలు దగ్ధమవడాన్ని బట్టి తెలుస్తోంది. అదే నిజమైతే, భారత్ సహా అనేక దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితి ఎంతో దూరంలో లేదు. అత్యంత ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారానే పశ్చిమాసియా దేశాలనుంచి ప్రపంచానికి రోజూ కోట్లాది పీపాల చమురు రవాణా అవుతూ ఉంటుంది. పశ్చిమాసియా దేశాలనుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. యుద్ధ సమయంలో ఈ మార్గం గుండా వెళ్తున్న చమురు ఓడలపై దాడులు చేసి, వైరిపక్షాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించడం కద్దు. నాలుగు దశాబ్దాల కిందట ఇరాన్ ఇరాక్ మధ్య యుద్ధం మొదలైనప్పుడు హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే చమురు ఓడలపై పరసర్పం దాడులు జరుపుకోవడంతో ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకున్న విషయం విస్మరించరాని అంశం. ఇరాన్ ఒమన్ దేశాలను విడదీసే హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. యుద్ధం ముదిరితే ఈ జలసంధిని ఇరాన్ మూసివేసే ప్రమాదం ఉంది. అలాగే ఇరాన్ నుంచి చమురును రవాణా చేసే ఓడలపై ఇజ్రాయెల్ దాడులు చేయనూవచ్చు. దీంతో చమురు అందక అనేక దేశాలు అల్లాడిపోవడం తథ్యం. భారత్‌కు సైతం ఒకప్పుడు ఇరానే అతి పెద్ద చమురు ఎగుమతిదారు. 2019లో అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్ నుంచి చమురు దిగుమతులు తగ్గించుకుని, రష్యా, ఇరాక్, సౌదీ అరేబియాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధిలో దాడులు పెరిగితే చమురు రవాణా స్తంభించిపోయి, ధరలు ఆకాశాన్నంటితే ఆ పరిణామం భారత్‌కూ ప్రమాద హేతువే. మరోవైపు దౌత్యపరంగానూ భారత్ చిక్కుల్లో పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రెండింటిలో ఏదో ఒక దేశాన్ని ఎంచుకోమంటే అది భారత్‌కు ఆత్మహత్యాసదృశమే అవుతుంది. అందుకే ఎప్పటిలాగే తటస్థ వైఖరిని అవలంబిస్తోంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని నిర్ద్వంద్వంగా ఖండించగా, భారత్ మాత్రం దౌత్యపరమైన మార్గాల ద్వారా యుద్ధానికి పరిష్కారం కనుగొనాలంటూ మధ్యేమార్గాన్ని అనుసరించింది. షాంఘై సహకార సంస్థలో ఇరాన్, భారత్ రెండూ సభ్యదేశాలే అయినప్పటికీ భారత్ గోడమీది పిల్లివాటాన్ని ప్రదర్శించడం అనేక విమర్శలకు దారితీసింది. బ్రెజిల్‌లో వచ్చే నెలలో జరగనున్న బ్రిక్స్ సదస్సు కూడా భారత్‌కు సంకటంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. బ్రిక్స్ దేశాల కూటమిలో ఇరాన్‌కు కూడా సభ్యత్వం ఉండటంతో భారత్ పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారబోతోంది. ఇరాన్‌ను సమర్థించడం ద్వారా ఇజ్రాయెల్‌తో విభేదిస్తే అమెరికాతో కోరి కయ్యం తెచ్చుకున్నట్లే అవుతుంది. ఇక, ఇరాన్‌లో భారత్ ఇప్పటికే చేపట్టిన చాబహార్ ఓడరేవు నిర్వహణపై కూడా యుద్ధ మేఘాలు కమ్ముకున్నట్లే కనిపిస్తోంది. ఈ ఓడ రేవు కోసం భారత్ ఇప్పటికే కోట్లాది డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఓడరేవు దెబ్బతింటే, అది భారత్‌కు తీరని నష్టం కలిగిస్తుంది. మరోవైపు ఇరాన్‌లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను క్షేమంగా స్వదేశానికి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. యుద్ధ నేపథ్యంలో ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో టెహ్రాన్ నుంచి భూమార్గం ద్వారానే విద్యార్థుల్ని తీసుకురావలసి ఉంటుంది. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధానికి చరమగీతం పాడేందుకు అగ్రదేశాలు చేయిచేయి కలపకపోతే చమురు సంక్షోభం ప్రపంచాన్ని కుదిపివేయడం తథ్యం. ఇప్పటికే చమురు ధరలు అంతకంతకూ ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో, యుద్ధం మరింత ముదిరితే ద్రవ్యోల్బణం పెచ్చుమీరి, అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం కావచ్చు.

అయితే, అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేస్తే తప్ప ఈ యుద్ధం ఆగేది కాదని అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ మొండికేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ తోనూ, ఇజ్రాయెల్ తోనూ స్నేహ సంబంధాలు గల భారత్ మధ్యవర్తిత్వానికి నడుం బిగించాలి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను నివారించే సామర్థ్యం భారత ప్రధానికి ఉందంటూ భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com


# 6వ రోజు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులు..



## 609 మంది మృతి

**న్యూఢిల్లీ,:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సైనిక వివాదం బుధవారం మరింత తీవ్రమైంది. వరుసగా ఆరో రోజు ఇరుపక్షాలు ఒకదానిపై ఒకటి భీకర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. ఇరుదేశాల వైమానిక దాడుల్లో ఇప్పటివరకు మొత్తం 609 మంది ప్రాణాలు కోల్పోగా వందల మంది పౌరులు గాయపడ్డారు. ఇరాన్‌లో 585 మంది మరణించగా.. ఇజ్రాయెల్‌లో 24 మంది వైమానిక దాడుల కారణంగా చనిపోయినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇజ్రాయెల్‌పై ఫట్టా-1 హైపర్‌సోనిక్ క్షిపణిని ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తో దాడుల్లో ఈ క్షిపణిని ఇరాన్ మొదటిసారి ఉపయోగించినట్లు అంతర్జాతీయ నివేదికలు తెలిపాయి. ఈరోజు తెల్లవారుజాము నుండి.. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడింది. దాదాపు 400 క్షిపణులను ప్రయోగించిందని.. వాటిని ఇజ్రాయెల్ అడ్డుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, అనుమానిత సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలో వైమానిక దాడులు కొనసాగిస్తోంది. కాగా, ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో చేరాలని డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్నారని అమెరికా మీడియా నివేదించింది. దాంతోపాటు జీ7 శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ ఆకస్మికత్తుగా తిరిగి అమెరికా రావడంతో అమెరికా ఇజ్రాయెల్‌తో చేతులు కలుపుతుందనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారని.. అమెరికన్ యుద్ధ విమానాలను రంగంలోకి దింపనున్నట్లు అమెరికా అధికారులు ధృవీకరించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాకున్నాడో తమకు తెలుసని.. మర్యాదగా బయటకు వచ్చి లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో ఖమేనీ.. యుద్ధం ప్రారంభమైందని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఇరాన్, ఇజ్రాయోల్ పై దాడులకు దిగింది.

# అది నిజమే.. నేను కూడా బాధితురాలినే: వైఎస్ షర్మిల



**హైదరాబాద్, :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ పై ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక కామెంట్స్ చేశారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని ఆమె చెప్పారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు.. సుప్రీం ఆదేశాల మేరకు భారత్ కు వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు ఆయనను మూడుసార్లు విచారించిన అధికారులు.. ఈ కేసులో దూకుడు పెంచారు. మరోసారి ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు వంటి వారిని మళ్లీ విచారిస్తూ కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ పై స్పందించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ నిజమేనని చెప్పారు. "బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమే. నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గర వాళ్ల ఫోన్‌లు ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తా. ఫోన్ ట్యాపింగ్‌పై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు విచారణ వేగవంతం చేయాలి. తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్, జగన్ సంబంధం ముందు.. రక్తసంబంధం కూడా చిన్నబోయింది" అని షర్మిల పేర్కొన్నారు.

# డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యం: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: గూగుల్ ఆవిర్భావం నుంచి ప్రపంచం మారిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు మన జీవితం అంతా డిజిటల్‌తో ముడిపడిపోయిందని, డిజిటల్ సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమైన అంశమని వివరించారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మన ఎకానమీ, గవర్నమెంట్ అన్ని డిజిటల్ అయ్యాయన్నారు. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ ఫస్ట్ ఛాయిస్ గా మారిందని, 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్‌గా మారుతుందని జోస్యం చెప్పారు. దేశ జిడిపికి తెలంగాణ 5 శాతం వాటా అందిస్తోందని, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలను చేపట్టామని, మహిళా సాధికారతకు గూగుల్ సహకారం ఆశిస్తున్నామని పేర్కొన్నారు. జీఎస్ఇసి హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని స్పష్టం చేశారు. గూగుల్ అనేది ఇన్నోవేటివ్ కంపెనీ అని, మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం అని, నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశామని రేవంత్ వివరించారు. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని, తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారని కొనియాడారు. తమ ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చామని రేవంత్ స్పష్టం చేశారు.

# కేసీఆర్ సంచలన నిర్ణయం..
# రైతుల పక్షాన మరో పోరాటం..!



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# అత్యంత భద్రమైన క్వాంటమ్ కమ్యూనికేషన్ పరీక్ష సక్సెస్
## డీఆర్‌డీవో, ఐఐటీ ఢిల్లీ శాస్త్రవేత్తల ఘనత

# కాంతివేగంతో డేటా



ప్రపంచంలోనే అత్యాధునిక, అత్యంత సురక్షితమైన సమాచార బదిలీ విధానమైన క్వాంటమ్ కమ్యూనికేషన్స్‌లో భారత్ తన సత్తా చాటింది. తొలిసారిగా అత్యంత భద్రమైన డేటా ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ అయిన క్వాంటమ్ కమ్యూనికేష్‌ను విజయవంతంగా పరీక్షించామని రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)%-%ఢిల్లీ సంయుక్తంగా ప్రకటించాయి. దీంతో డేటా హ్యాకింగ్‌కు ఎలాంటి అవకాశంలేని విధానాన్ని భారత్ తన రహస్య సమాచారమార్పిడి కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభించింది. ఢిల్లీ క్యాంపస్‌లో ఫ్రీ-స్పేస్ ఆప్టికల్ లింక్ ద్వారా శాస్త్రవేత్తలు ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరీక్షించి చూశారు. ఈ వివరాలను రక్షణ శాఖ వెల్లడించింది. సెకన్‌కు 250 బిట్స్ సెక్యూర్ కీ రేటుతో ఈ విధానాన్ని పరీక్షించారు. ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అభినందించారు.

## ఏమిటీ క్వాంటమ్ కమ్యూనికేషన్?

క్వాంటమ్ కమ్యూనికేషన్ అనేది సాధారణ ప్రజలు అస్సలు నమ్మలేనంతటి, గమ్మత్తైన సమాచార మార్పిడి విధానం. సాధారణభాషలో చెప్పాలంటే.. ఇద్దరు స్నేహితుల వద్ద చెరో వాకీటాకీ ఉందనుకుందాం. వాకీటాకీ అనేది కాస్తంత దూరాలకు మాత్రమే పనిచేస్తుంది. కానీ ఈ స్నేహితుల్లో ఒకడు చంద్రమండలం మీద ఉన్నాసరే అతను మాట్లాడేది ఇతని వాకీటాకీలో వినిపిస్తే ఎలా ఉంటుంది?. మధ్యలో ఎవ్వరూ వీరి మాటలను ట్రాక్ చేయడంగానీ, హ్యాక్‌చేయడంగానీ కుదరకపోతే!. అద్భుతమే కదా. ఆ అద్భుతాన్ని సుసాధ్యంచేసే ప్రక్రియే క్వాంటమ్ కమ్యూనికేషన్. విశ్వంలోనే అత్యంత సూక్ష్మమైన కాంతి అణువు(ఫొటాన్)ల సాయంతో పూర్తి సురక్షితంగా సమాచారాన్ని చేరవేయవచ్చు.

## ఇదంతా క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ మహిమ!

క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ దృగ్విషయం కారణంగా ఇలా అతిసూక్ష్మస్థాయిలో డేటాను మరోచోటుకు బదిలీచేయొచ్చు. దూరంతో సంబంధంలేకుండా ఎంతటి దూరాల మధ్యనున్న అణువుల మధ్య కూడా ఒక మార్మికమైన బంధం, బదిలీ సాధ్యమవుతుంది. దీనినే క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్ అంటారు. కిలోమీటర్ దూరంలోని అణువుల మధ్య డేటా ట్రాన్స్‌ఫర్‌ను డీఆర్‌డీవో, ఐఐటీ శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తిచేశారు. దీనిని సింపుల్‌గా చెప్పాలంటే... 1990 దశకంలో పెద్ద హిట్ అయిన హీరో నాగార్జున సినిమా 'హలో బ్రదర్' చూసే ఉంటారు. అందులో కవల సోదరుల్లో ఒకరు ఎలా డ్యాన్స్‌చేస్తే మరొకరు అలాగే కాలుకదపడం, ఎలా ఫైట్‌చేస్తే అలాగే డిష్యుండిష్యుం పోరాటం చేయడం చూసే ఉంటారు. క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్‌లో కూడా అచ్చం ఇలాగే ఒక అణువుపై మనం సమాచారాన్ని నిక్షిప్తం చేస్తే 'క్వాంటమ్ ఎంటాంజిల్‌మెంట్' ద్వారా దానితో అదృశ్యబంధం ఏర్పర్చుకున్న ఫొటాన్ కణం మీద సైతం అదే సమాచారం తక్కున ప్రత్యక్షమవుతుంది. పాత సినిమాల్లో మంత్రదండం సాయంతో మాంత్రికుడు ఒకచోట మాయమై మరోచోట ప్రత్యక్షమైనట్లు డేటా సైతం ఒక చోట నుంచి మరో చోటుకు కాంతివేగంతో ప్రసారమవుతుంది. నేటి సైబర్ ప్రపంచంలో దాదాపు ప్రతీ సమాచారం హ్యాకర్ల చేతికి చిక్కుతుంది. కానీ క్వాంటమ్ కమ్యూనికేషన్‌లో ఇది అసాధ్యం. ఒకవేళ అత్యంత నిపుణుడైన హ్యాకర్ ఈ జంట మధ్య డేటాచోరీకి యత్నిస్తే వెంటనే ఈ సెండర్, రిసీవర్లకు తెల్సిపోతుంది.

## ఫ్రీ-స్పేస్ ద్వారా..

ఫ్రీ-స్పేస్ అంటే బహిరంగంగా ఈ సమాచార బదిలీ జరుగుతుంది. ఇందులో ఎలాంటి కేబుళ్లకు, వైర్లకు పనిలేదు. వేల కిలోమీటర్లదూరంలోని రెండు భవంతుల మధ్య, రెండు శాటిలైట్ల మధ్య కూడా క్వాంటమ్ కమ్యూనికేషన్‌ను ఉపయోగించవచ్చు. సైనిక రహస్యాల స్థాయిలో అత్యంత సురక్షితంగా డేటాను పంపించడానికి ఇప్పుడు అందుబాటులో ఉన్న అన్ని ఇంటెలిజెన్స్ టూల్స్ కంటే క్వాంటమ్ కమ్యూని కేషన్ అనేది మెరుగైంది. ఈ విధానంలో పంపే సమాచారాన్ని మూడో వ్యక్తి పసిగట్టలేరు. భారత్‌లో భవిష్యత్తులో క్వాంటమ్ నెట్‌వర్క్ లు, అల్ట్రా సెక్యూర్ ఇంటర్నెట్ కనెక్షన్లకు ఈ విధానం బాటలువేయనుంది. ఎన్‌క్రిప్షన్ ద్వారా జాతీయ భద్రత, రక్షణ, ఆర్థిక, టెలికమ్యూనికేషన్స్ రంగాల్లో భవిష్యత్తులో ఈ సాంకేతికతను విరివిగా వాడుకోవచ్చు.

# పిల్లలను కనడానికి ఆలోచిస్తున్న వైనం

## ఇప్పుడే వద్దు! ఇద్దరు చాలు!!
## వద్దనుకోవడం లేదా వాయిదాకు మొగ్గు
## ఆర్థిక, అనారోగ్య సమస్యలే ప్రధాన కారణం
## అమెరికా, భారత్‌లలో కొన్ని విషయాల్లో పోలికలు ఐక్యరాజ్యసమితి నివేదికలో ఆసక్తికర అంశాలు



'ఉద్యోగం / వ్యాపారంలో స్థిరపడాలి. ఆ తర్వాతే పెళ్లి, పిల్లలు'.. ఇంతేగా ఓ సగటు యువతీ, యువకుడి ఆలోచన. ఇదంతా పెళ్లికి ముందు. పెళ్లి తర్వాత వారి ఆలోచనల్లో చాలా మార్పులొస్తున్నాయి. ఇప్పుడే వద్దు అని చెప్పేవారు కొందరైతే.. ఇద్దరిని మించి పెంచలేం బాబోయ్ అంటున్నవారు మరికొందరు. పిల్లలను వద్దనుకోవడానికి లేదా వాయిదా వేయడానికే మొగ్గుచూపుతున్న జంటల సంఖ్య పెరుగుతోంది. ప్రధానంగా విద్యావంతులైన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ఆర్థిక, అనారోగ్య సమస్యలే పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.

6గురు పిల్లలుగా ఉండేది. ఇప్పుడు ఇది 1.9కి పడిపోయింది. అంటే ఇద్దరు పిల్లలు కూడా కాదన్నమాట. ప్రపంచ సగటు 2.2తో పోలిస్తే ఇది తక్కువే. ఇందుకు ఆర్థిక పరిమితులు, ఉద్యోగ అభద్రత, అనారోగ్య సమస్యలు... ఇలా ఎన్నో కారణాలు. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) రూపొందించిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2025' నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచ జనాభాలో 37 శాతం మంది ఉన్న భారత్, అమెరికా వంటి 14 దేశాల్లో ఈ సర్వే నిర్వహించారు.

## అనారోగ్య సమస్యలు

వంధ్యత్వం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు భారత్‌లో 13 శాతం, అమెరికాలో 16 శాతం మంది వెల్లడించారు. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పీసీఓఎస్) వంటి హార్మోన్ల సమస్యలు, థైరాయిడ్, ఊబకాయం వంటివి సంతానోత్పత్తికి ఆటంకంగా మారుతున్నాయి. సమయపాలన లేని ఆహారపుటలవాట్లుబీ విధులు, ఉద్యోగంలో భాగంగా గంటల తరబడి కంప్యూటర్లకు అతుక్కుపోవడం, శారీరక శ్రమ లేమి, వంశపారంపర్యంగా వస్తున్న సమస్యలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. గర్భధారణ సమయంలో సరైన వైద్య సంరక్షణ లేకపోవడం కారణమని భారత్‌లో 14 శాతం, యూఎస్‌లో 8 శాతం మంది తెలిపారు. గర్భం వచ్చిన తర్వాత తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలి. వారు సూచించిన పరీక్షలు చేయించడంతోపాటు, మందులు వాడాలి. ఈ ప్రక్రియను ఆర్థికంగా భారంగా భావించడమో, లేదా వైద్య సౌకర్యాలు లేకపోవడమో కారణంగా.. మాతృత్వాన్ని కాదనుకోవడమో, వాయిదా వేయడమో చేస్తున్నారు.

**పిల్లలు వద్దనుకోవడం లేదా పిల్లలను కనడం వాయిదా వేయడానికి కారణం (చెప్పినవారి శాతం)**

| | భారత్ | అమెరికా |
|---|---|---|
| ఆర్థిక పరిమితులు | 38 | 38 |
| నిరుద్యోగం, ఉద్యోగ అభద్రత | 21 | 17 |
| వంధ్యత్వం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు | 13 | 16 |
| గర్భధారణ సంబంధిత వైద్య సంరక్షణ లేమి | 14 | 8 |
| నాణ్యమైన పిల్లల సంరక్షణ లేమి | 18 | 12 |
| భాగస్వామి తక్కువ మంది పిల్లలను కోరుకోవడం | 19 | 19 |
| తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులు | 15 | 12 |
| గృహ సంబంధ సమస్యలు (అధిక అద్దెలు, సరిపడా స్థలం లేకపోవడం వగైరా) | 22 | 15 |

## చూసుకునేవారు లేక..

తగినంత/నాణ్యమైన పిల్లల సంరక్షణ అవకాశాలు లేకపోవడం కారణమని భారత్‌లో 18 శాతం, అమెరికాలో 12 శాతం మంది తెలిపారు. అంటే పిల్లలను చూసుకోవడానికి పెద్దవారు అందుబాటులో లేకపోవడం, సంరక్షణ కేంద్రాల లేమి.. కుటుంబాలను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను చూసుకునేవారు లేకపోతే తల్లిదండ్రులు పని చేయడం కష్టతరం అవుతుంది. వారి ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మహిళలు ఉద్యోగాలకు దూరం కావడానికి దారితీస్తుంది. ఇలాంటి కారణాలతో భాగస్వామి తక్కువ మంది పిల్లలను కోరుకోవడమూ ప్రధాన కారణమని భారత్, యూఎస్‌లలో 19 శాతం మంది వెల్లడించారు. మనదేశంలో జననాల రేటు 1960లలో సగటున ఒక్కో మహిళకు సుమారు

## ఇద్దరు చాలంటున్నారు

ఎంతమంది పిల్లలు కావాలని అడిగితే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది చెప్పిన సమాధానం.. ఇద్దరు! మనదేశంలో అసలు పిల్లలే వద్దన్నవారు సగటున 5 శాతం కాగా, ఇది అమెరికాలో సుమారు 14 శాతం కావడం గమనార్హం. ఒక్కరే చాలని మనదేశంలో సగటున 14 శాతం మంది చెబితే.. అమెరికాలో కేవలం 7 శాతం మందే ఇలా కోరుకున్నారు. ఇద్దరు బిడ్డలు కావాలని మనదేశంలో పురుషుల్లో 33 శాతం, మహిళల్లో 41 శాతం మంది చెప్పారు. అమెరికాలో ఇలా కావాలన్నవారి సగటు కేవలం 26 శాతమే. మనదేశంలో ముగ్గురు లేదా నలుగురు పిల్లలు కావాలన్నవారు స్త్రీ, పురుషుల్లో గరిష్ఠంగా 6 శాతాన్ని కూడా మించలేదు. ఆసక్తికరంగా అమెరికాలో ఇలా కావాలన్నవారు దాదాపు 16 శాతం.

## ఆర్థిక పరిమితులు

భారత్, అమెరికాలో ఆర్థిక పరిమితులే ప్రధానంగా మాతృత్వానికి అడ్డంకిగా ఉన్నాయని 38 శాతం మంది వెల్లడించారు. ఆదాయ అసమానతలు, అప్పులు పేరుకుపోవడం, ఊహించని ఖర్చులు, ఉద్యోగ భద్రత లేకపోవడం, నిరుద్యోగం, పొదుపు లేకపోవడం లేదా సరైన ఆర్థిక ప్రణాళిక లేకపోవడం వంటి ఆర్థిక పరిమితులు చుట్టుముడుతున్నాయి. ఈ సవాళ్లే కుటుంబ జీవితంలోని వివిధ అంశాలను.. ప్రధానంగా బిడ్డలను కనాలన్న నిర్ణయాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. పిల్లలను వద్దనుకోవడానికి.. నిరుద్యోగం లేదా ఉద్యోగం పోతుందేమోనన్న అభద్రతాభావం కారణమని 21 శాతం భారతీయులు, 17 శాతం అమెరికన్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జాబ్ మార్కెట్‌లో అనిశ్చితి ఒకవైపు.. ఏఐ వంటి నూతన సాంకేతికత రాకతో కొన్ని రంగాలకు చెందిన పలు విభాగాల్లో ఉద్యోగుల తీసివేతలు మరోవైపు.. వెరసి యువతకు ఉద్యోగాలు, కొత్త అవకాశాల వేట తప్పడం లేదు. ఇవన్నీ కూడా పిల్లలను కనాలా వద్దా అన్న నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

# వలసలే వర్తమాన వాస్తవం



ఆకలి నుంచి, అగడ్తల నుంచి, వేధింపుల నుంచి, ఘర్షణల నుంచి, మృత్యువు నుంచి సుదూరంగా వెళ్లిపోవడానికీ, సురక్షితంగా బతకడానికీ సాధారణ ప్రజానీకం చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచంలో అంతకంతకూ ఎక్కువవుతున్నాయి. ప్రతి దేశంలోనూ జాతీయవాద ధోరణులు పెరిగి, మెజారిటీ వాదం ముదిరి సరిహద్దులు మూసుకుపోతున్నా బతుకుపోరులో పరాజితులవుతున్న సాధారణ జనం ఎప్పటిలా 'వలస గీతం' పాడుతూనే ఉన్నారు. నిరుడంతా ఒక దేశం నుంచి మరో దేశానికి కోట్లాదిమంది ప్రజానీకం వలసపోయారని లాన్సెట్ నివేదిక ప్రకటించింది. ఒక్క మాటలో- ప్రతి ఎనిమిది మందిలో ఒకరు స్వస్థలాలను వదిలిపోతున్నారు. ఒక్కో దేశంలో ఒక్కో సమస్య. నియంత పోకడలతో ఉండే పాలకులు కావొచ్చు... సాయుధ ముఠాల బెదిరింపుల వల్ల కావొచ్చు, కళ్లముందు జరుగుతున్న ఘర్షణలు ముదిరి తమను కూడా కబళిస్తాయన్న భయం కావొచ్చు-ఎందరెందరో సురక్షిత ప్రదేశాలను అన్వేషిస్తూ తెలియని తీరాలకు పయనమవుతున్నారు. వీటికి తోడు ఈ 21వ శతాబ్దంలో వాతావరణ మార్పుల కారణంగా వచ్చిపడుతున్న సమస్యలు కూడా వలసలను పెంచుతున్నాయని లాన్సెట్ నివేదిక సూచిస్తోంది. భారీ ఆనకట్టల నిర్మాణం, మైనింగ్, పరిశ్రమల స్థాపన వంటి వాటికి అభివృద్ధి పేరిట అనుమతులిస్తున్నారు. ప్రభుత్వాలు నామమాత్రంగా ఇచ్చే పరిహారం ఏ మూలకూ చాలక, చేసేందుకు పనులేమీ లేక వలసలు తప్పటం లేదు. ఇలాంటి 'అభివృద్ధి' పర్యవసానంగా కరువు, వరదలు, ఇతరేతర ప్రకృతి వైపరీత్యాలు కాటేస్తు న్నాయి. ఆహారం, మంచినీరు సంగతలా ఉంచి కనీసం తలదాచుకోవటానికి కూడా ఏమీ మిగలక పోవటం సమస్యాత్మకం అవుతోంది. ఇలాంటివారిని స్వదేశంలోనే సంశయంతో చూస్తారు. తమ వనరులు కాజేస్తారని, జీవికకు ముప్పు తెస్తారని ఆందోళన పడతారు. పరాయి దేశాలకు పోతే చెప్పేదేముంది? మన దేశం వరకూ చూస్తే వలసల్లో దాదాపు 99 శాతం అంతర్గతమైనవేనన్నది నిపుణుల మాట. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వలసలు అధికంగా ఉంటుండగా, వారికి ఆశ్రయమిచ్చే రాష్ట్రాల్లో ఢిల్లీ, మహారాష్ట్రలది అగ్రస్థానం. వలసపోయే వారిలో ఇతరేతర సమస్యలకు తోడు ఆరోగ్య సమస్యలు కూడా తక్కువేమీ కాదు. ఎండనక, వాననక, తిండితిప్పలు లేక గత్యంతరం లేక కాలినడకన వెళ్లేవారుంటారు. ఎగిసిపడు తున్న అలలు కలవరపరుస్తున్నా, ఏ క్షణమైనా మింగేస్తాయన్న భయాందోళనలున్నా నాటుపడవ లపై సముద్రాలను దాటాలని చూసేవారూ ఉంటున్నారు. ఇలాంటివారంతా వ్యాధుల బారినపడి ఆదరించేవారు లేక, వైద్యసాయం అందక మృత్యుముఖంలోకి పోతున్నారు. తొలుత 2008లో, ఆ తర్వాత 2017లో ఐక్యరాజ్యసమితి ఈ సమస్యపై తీర్మానాలు చేసింది. ప్రత్యేకించి వలసదారుల ఆరోగ్యావసరాలను చూసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సభ్యదేశాలకు సూచించింది. అయిదేళ్ల క్రితం ప్రపంచ ఆరోగ్యసంస్థ ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. కానీ ఆ సంస్థలో దీనిపై శ్రద్ధపెట్టి పనిచేసే విభాగాలు ఆర్థిక సమస్యలతో మూతబడ్డాయి. వలసదారుల్ని చూసి భయపడే సాధారణ ప్రజానీకం, దీన్ని తమకనుకూలంగా మార్చుకుని అధికారం అందుకోవాలనుకునే రాజకీయ పక్షాల నాయకులు సమస్యను మరింత జటిలం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో వలసదారుల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన చర్యలు కూడా ఉన్నాయి. కానీ పట్టించుకునే వారేరి? సక్రమంగా ఆలోచించి వినియోగించుకుంటే వలసదారులు ఏ సమాజాభివృద్ధికైనా తోడ్పడతారు. చాలా రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, బిహార్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చే నిర్మాణరంగ, వ్యవసాయరంగ కార్మికులకు పనులు లభిస్తున్నాయి. కానీ వారి యోగక్షేమాలు పట్టక పోవటం, వారి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన పథకాలు లేకపోవటం సమస్యలకు దారి తీస్తోంది. దురదృష్టవశాత్తూ హింసనుంచీ, వేధింపులనుంచీ తప్పించుకుని వస్తున్న వలసదారుల్ని అనుమాన దృక్కులతో చూసే వైఖరి పెరుగుతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిన మొదట్లోనే ప్రపంచ మానవ హక్కుల డిక్లరేషన్ వెలువరించింది. దానికి అనుగుణంగా 1951లో శరణార్థుల ఒడంబడిక అమల్లోకొచ్చింది. మన దేశంతోపాటు ఇండొనేసియా, క్యూబా, ఎరిత్రియా, లిబియా వంటి దేశాలు దానిపై సంతకం చేయలేదు. అలా సంతకం చేయకపోయినా శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ వంటి దేశాలనుంచి వచ్చిన శరణార్థులను భారత్ ఆదుకుంది. టిబెట్ నుంచి వచ్చిన 80,000 మంది గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. కానీ ఆ ఒడంబడికను గుర్తించి సంతకం చేస్తే దానికింద శరణార్థులకు కల్పించాల్సిన తప్పనిసరి సదుపాయాలు వగైరా వుంటాయి. ఇక్కడికొచ్చినవారు వాటిని కోల్పోవాల్సి వస్తోంది. ఎంతో సంపన్నవంతమైన అమెరికాయే వలసలను అడ్డుకోవటానికి వేలాది మందిని జైళ్లపాలు చేస్తోంది. వెనక్కి పంపుతోంది. చాలా యూరప్ దేశాలు ఆ మార్గాన్నే అనుసరిస్తున్నాయి. ఇక అంతంత మాత్రం ఆర్థిక వ్యవస్థలతో సతమతమయ్యే దేశాల్లో శరణార్థులను, వలసదారులను ఆదరిస్తారని ఆశించటం దురాశే. ఎవరెంత వ్యతిరేకిస్తున్నా, ద్వేషిస్తున్నా వలసలు మున్ముందు మరింత పెరుగుతాయని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఎందుకంటే వారు తమ ఇష్టానుసారం రావటం లేదు. తప్పనిసరై, గత్యంతరం లేక స్వస్థలాలను వదల వలసి వస్తోంది. వలసలను వ్యతిరేకించటం కాక, వాటిని అనుకూలంగా మలుచుకోవటం ఎలాగో నేర్చుకోవటం అన్ని దేశాలకూ తప్పనిసరి.

సంపాదకీయం

# విమానం కూలిన చోట 70తులాల బంగారం సేకరించి.. మానవత్వం చాటి..!

ఇటీవల అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన (%ఖీశ్రీఅస్త్రష్ట్ర జతీఘంష్ట్ర%) ఘటన అంతులేని విషాదం నింపింది. ఈ దుర్ఘటనలో 270మందికి పైగా మరణించడం ప్రతిఒక్కరినీ కలచివేసింది. ఈ విషాద సమయంలో సత్వరమే స్పందించి మానవత్వాన్ని చాటుకున్న వ్యక్తుల్లో రాజేశ్ పటేల్ ఒకరు. విమానం కుప్పకూలిన విషయం తెలియగానే హుటాహుటిన ఘటనా స్థలానికి పరుగెత్తిన ఆయన.. మృతదేహాలు, క్షతగాత్రులను అంబులెన్సుల్లోకి ఎక్కించడంలో ఎంతగానో కృషిచేశారు. సహాయక చర్యల అనంతరం ఘటనా స్థలం వద్ద పొగలు కక్కుతున్న శిథిలాల్లో వెతికి మరీ.. దాదాపు 70 తులాల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు, కొన్ని అమెరికా డాలర్లు సేకరించి పోలీసులకు అప్పగించడం ద్వారా తన నిజాయతీని సైతం చాటుకున్నారు.

**తొలి 20 నిమిషాలు దగ్గరికి వెళ్లలేకపోయాం..**

నిర్మాణ రంగంలో వ్యాపారిగా ఉన్న రాజేశ్ పటేల్.. ఈ దుర్ఘటన అనంతరం అక్కడ నెలకొన్న పరిస్థితులను వివరించారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కూలగానే ఒక్కసారిగా శబ్దం వచ్చి.. ఆకాశంలోకి ఓ పెద్ద అగ్నిగోళంలా ఎగసిపడిందన్నారు. అప్పుడు తాను ఘటనా స్థలానికి కేవలం 300 మీటర్ల దూరంలోనే ఉన్నట్లు తెలిపారు. బీజే వైద్య కళాశాల హాస్టల్ కాంప్లెక్స్‌పై విమానం కూలిందని తెలిసిన వెంటనే వీలైనంత ఎక్కువ మందిని కాపాడాలనే ఆశతో ఆ ప్రాంతానికి పరుగెత్తినట్లు చెప్పారు. కానీ, తొలి 15 నుంచి 20 నిమిషాల వరకు ఘటనా స్థలికి దగ్గరగా తాము వెళ్లలేకపోయామన్నారు. మంటలు అదుపులోకి వచ్చిన తర్వాతే సహాయక చర్యలు ప్రారంభించగలిగినట్లు వెల్లడించారు.

**పాత చీరలతోనే మృతదేహాల తరలింపు..**

"మాకు అందుబాటులో స్ట్రెచర్లు లేవు. దీంతో పాత చీరలు, బెడ్‌షీట్లు, గన్నీ బ్యాగుల్లోనే మృతదేహాలు, క్షతగాత్రులను అంబులెన్సుల్లోకి ఎక్కించాం" అని వివరించారు. సహాయక చర్యలు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు సంబంధించిన వస్తువులను సంరక్షించే పనిలో నిమగ్నమైన అతడికి ఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్న 10- 15 హ్యాండ్ బ్యాగ్‌లు కాలిపోయిన స్థితిలో లభ్యమయ్యాయి. "వీటిలో 70 తులాల బంగారు ఆభరణాలు, 8-10 వెండి వస్తువులు, కొన్ని పాస్‌పోర్టులు, భగవద్గీత పుస్తకం, రూ.50వేల నగదు, 20 డాలర్లు ఉన్నాయి. వాటిని మేం రెస్క్యూ ఆపరేషన్ పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారికి అప్పగించాం" అని తెలిపారు. గతంలో ఫొటో గ్రాఫర్‌గా పనిచేసిన పటేల్.. 2008లో అహ్మదాబాద్ వరుస పేలుళ్ల తర్వాత అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రిలో వాలంటీర్‌గా పనిచేశారు. ఆస్పత్రి ట్రామా సెంటర్‌లో జరిగిన పేలుడులో తన ఇద్దరు సన్నిహితులను కోల్పోయారట.

**ప్రతి వస్తువునూ అప్పగిస్తాం: పోలీసులు**

మరోవైపు, విమాన దుర్ఘటన జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకున్న ప్రతి విలువైన వస్తువును మృతుల బంధువులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఒక జాబితాను తయారు చేసి ఎయిరిండియాతో సమన్వయం చేసుకొని అందించే ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న వారిలో 241మంది మృతి చెందగా.. ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. అలాగే, ఈ విమానం భవనాలపై కుప్పకూలడంతో ఐదుగురు ఎంబీబీఎస్ విద్యార్థులతో పాటు మరో 29మంది ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది.

# చంద్రబాబుకు ఒక సూచన చేస్తున్నా, మాకు ఎన్‌ఓసీ ఇస్తే మీకు ఒకే చెబుతాం

తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరాలు చెబుతోందన్న సీఎం రేవంత్

తమ ప్రాజెక్టులకు ఎన్‌ఓసీ ఇస్తే, ఏపీకి ఎలాంటి అభ్యంతరం చెప్పబోమన్న సీఎం

గోదావరి-బనకచర్లపై కేసీఆర్, జగన్ 2019లోనే చర్చించారన్న రేవంత్

కేసీఆర్ చేసిన సంతకమే తెలంగాణకు ప్రతిబంధకమన్న ముఖ్యమంత్రి

రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేసిన రేవంత్



హైదరాబాద్: తెలంగాణలోని పలు సాగునీటి ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నిరభ్యంతర పత్రాలు (ఎన్‌ఓసీలు) జారీ చేస్తే, ఏపీ ప్రాజెక్టులపై తాము కూడా ఎలాంటి అభ్యంతరం చెప్పబోమని ఆయన స్పష్టం చేశారు. "ఈరోజు అందుకే నేను పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు సూచన చేస్తున్నాను. కేంద్రంలో మీకు పలుకుబడి ఉండవచ్చు.. మీరేం చెబితే మోదీ గారు అది వినవచ్చు. అలా అని ప్రాజెక్టులన్నింటికీ అనుమతి వస్తుందని అనుకుంటే అది భ్రమ. అలాంటి వాటికి అవకాశం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో అవసరమైన ప్రణాళిక, వ్యూహరచన మా వద్ద ఉంది. మేము వివిధ రాజ్యాంగబద్ధమైన సంస్థలకు ఫిర్యాదు చేస్తున్నాం. అక్కడ మాకు న్యాయం జరగకుంటే న్యాయస్థానాలకు వెళతాం.. అక్కడి నుంచి ప్రజల వద్దకు వెళతాం" అని ఆయన అన్నారు. బుధవారం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు.

గోదావరి-బనకచర్లపై గత ప్రభుత్వాల ఒప్పందం

2019 అక్టోబరులోనే అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించే విషయంపై చర్చించారని రేవంత్ రెడ్డి అన్నారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే ఒకరకంగా అంకురార్పణ జరిగింది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్లు నాడు 'నమస్తే తెలంగాణ' పత్రికలో కథనాలు కూడా వచ్చాయి" అని ఆయన తెలిపారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకు సాగాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే అత్యంత ముఖ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

కేసీఆర్ నిర్ణయాలపై రేవంత్ విమర్శలు

2016 సెప్టెంబర్ 21న కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ, ఏటా 3 వేల టీఎంసీల గోదావరి నీరు వృథాగా సముద్రంలోకి పోతోందని అన్నారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. "ఈ విషయంపై మొదట మాట్లాడిందే కేసీఆర్. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో రికార్డుల్లో స్పష్టంగా ఉంది. తెలంగాణకు కృష్ణా నది జలాల్లో 299 టీఎంసీలు సరిపోతాయని కూడా ఆనాడే కేసీఆర్ అంగీకరించి సంతకం చేశారు. ఆ సంతకమే ఇప్పుడు తెలంగాణకు గుదిబండగా మారింది" అని ఆయన విమర్శించారు. తెలంగాణకు 968 టీఎంసీల నీటిని వాడుకునేలా ప్రాజెక్టులకు ఏపీ ఎన్‌ఓసీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భవిష్యత్ కార్యాచరణ

గోదావరి-బనకచర్ల ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటామని చెప్పారు. ఈ విషయంలో అన్ని పార్టీలను కలుపుకొని పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.

సీఎం వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ ఎంపీ

మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొనే కేసీఆర్ మాట్లాడారని ఆయన వివరణ ఇచ్చారు. కృష్ణా నదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే తమకు అభ్యంతరం లేదని మాత్రమే కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. ఈ సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందని ఆరోపించారు.

# దేశంలో మళ్లీ కరోనా అలజడి.. నాలుగు కొత్త ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు గుర్తింపు!

దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

ఒమిక్రాన్ నాలుగు కొత్త ఉపరకాలే కారణమని వెల్లడి

ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్.1.16, ఎన్‌బీ.1.8.1 గా గుర్తింపు

మే నెల నుంచి ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ ప్రభావం ఎక్కువ

ప్రస్తుతం 6483 యాక్టివ్ కేసులు, ఈ ఏడాది 113 మరణాలు

కేరళ, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీలో వైరస్ వ్యాప్తి అధికం



ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఇటీవల కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ తాజా కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు కొత్త ఉపరకాలే (సబ్ వేరియంట్లు) కారణమని పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ) నిర్ధారించింది. జీనోమ్ సీక్వెన్సింగ్ ద్వారా ఈ కొత్త ఉపరకాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాలు వ్యాక్సిన్‌ల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో ఉపయోగపడతాయని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా నమోదవుతున్న కరోనా కేసుల నమూనాలను విశ్లేషించినప్పుడు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు ఉపరకాలు వెలుగులోకి వచ్చినట్లు ఎన్ఐవీ-పుణె డైరెక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ వివరించారు. "మేము వీటిని ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్.1.16, ఎన్‌బీ.1.8.1 వేరియంట్లుగా గుర్తించాం. మొదట్లో జేఎన్.1.16 వేరియంట్ వల్ల కేసులు పెరిగినా, ఈ ఏడాది మే నెల నుంచి ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఎల్ఎఫ్.7, ఎల్‌పీ.81.2 అనే రెండు వేరియంట్లు కలిసి ఎక్స్ఎఫ్‌జీగా రూపాంతరం చెందాయి" అని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి జన్యుక్రమాన్ని విశ్లేషించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ రెండో వారం నుంచి దేశంలో కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,483 కొవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు కరోనా కారణంగా 113 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉండగా, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లో కూడా వైరస్ వ్యాప్తి అధికంగానే ఉంది. అయితే, ప్రస్తుతానికి ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువగానే ఉందని, బాధితులు ఎక్కువగా ఇళ్లలోనే ఉంటూ అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వ్యాధి లక్షణాలు స్వల్పంగా ఉండటంతో ఆసుపత్రులలో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉందని తెలుస్తోంది. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్‌కు ప్రోత్సాహం

ఏలూరు జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం

పెదవేగి ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష

రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు



ఏలూరు : ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ ఏడాది జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంటను విస్తరించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం ఆయన పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని (ఐఐఓపీఆర్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు, ఆయిల్ ఫామ్ కంపెనీల ప్రాసెసర్లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై ప్రధానంగా చర్చించారు. అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలు, కోకో వంటి అంతర పంటల సాగుపై అవగాహన, డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం, వరి, పొగాకు వంటి సంప్రదాయ పంటల నుంచి ఆయిల్ ఫామ్ వైపు పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ ఫామ్ సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించడం వంటి కీలక అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నతమైన స్థానంలో ఉందని ప్రశంసించారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు, ఆయిల్ ఫామ్ ప్రాసెసర్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. సుమారు 29 మంది శాస్త్రవేత్తలు ఇక్కడ పనిచేస్తున్నారని, 250 ఎకరాల విస్తీర్ణంలో చక్కటి మౌలిక సదుపాయాలతో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు అధిక దిగుబడులు అందించే ప్రక్రియలను, వివిధ పరిశోధనల గురించి సంస్థ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల సురేష్ లోతుగా వివరించారని మంత్రి తెలిపారు. ప్రధానంగా ఐదు కంపెనీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలతో ఆయిల్ ఫామ్ పంట సాగుపై సుదీర్ఘంగా చర్చించామని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి సారించామని అన్నారు. అభివృద్ధిలో జిల్లాను ప్రస్తుతమున్న 5వ స్థానం నుంచి 3వ స్థానానికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జీడీపీ వృద్ధికి ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంటను మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై ముఖ్యమంత్రి సమక్షంలో పలుమార్లు చర్చించినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని 5 వేల హెక్టార్ల నుంచి 15 వేల హెక్టార్లకు పెంచినట్లు ప్రకటించారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆయిల్ ఫామ్ పంట సాగులో ఉన్న సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి తెలిపారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం పంచుకోవడంలో కొంత జాప్యం జరుగుతోందని గుర్తించామన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో ఒక పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

రైతు సహాయ కేంద్రాల సిబ్బంది, హార్టికల్చర్ ఫీల్డ్ విస్తరణాధికారులు, ఐదు ప్రధాన కంపెనీల ప్రతినిధులకు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోధన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రతినెలా సమావేశమై సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పురుగుల నివారణకు వాడాల్సిన ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులకు ఒక్క రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా మోసం చేసిందని, అలాగే ఆయిల్‌ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, ప్రభుత్వం తరపున ఎంతవరకు ఆదుకోగలమో పరిశీలిస్తామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, రైతులు కష్టపడి తెచ్చుకున్న మొక్కలకు సంబంధించి అందించాల్సిన సబ్సిడీలో ఎటువంటి జాప్యం లేకుండా నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారుఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తే డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును విస్తరించుకోవచ్చని, ఇతర జిల్లాల్లోని రైతులను కూడా ప్రోత్సహించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. 2027 వరకు ఉన్న జాతీయ ఆయిల్ మిషన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగులో దేశంలో సింహభాగంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన సబ్సిడీలను, ప్రోత్సాహక విధానాలను అందిపుచ్చుకుని మన ప్రాంతంలో మెరుగైన ఆయిల్ ఫామ్ సాగును తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, జిల్లాలోని పెదపాడు తదితర డెల్టా ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని మంత్రిని కోరారు. ఈ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి డిమాండ్ ఉందని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే, మీరు కాఫీ తాగటం ఇలా అలవాటు చేసుకోండి..



కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### బరువు తగ్గండి..

మీరు బరువు తగ్గాలనుకుంటే, కాఫీ మీకు ఉత్తమ ఎంపిక. తీయని కాఫీ తాగడం ద్వారా మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే, కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మీ హృదయ స్పందన రేటు, శక్తి వ్యయాన్ని తాత్కాలికంగా పెంచుతుంది. రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

### యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి..

యాంటీఆక్సిడెంట్ల ప్రధాన వనరులలో కాఫీ ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యంతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్, సెల్-డ్యామేజింగ్ మాలిక్యూల్స్ హానికరమైన ప్రభావాలతో పోరాడటానికి యాంటీఆక్సిడెంట్లు శరీరానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అలాగే, తియ్యని కాఫీ మీ శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తగిన మోతాదులో కాఫీ తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి.

### మూడ్ మెరుగుదల

రోజూ జరిగే కొన్ని విషయాలు మనల్ని బాగా అలసిపోయేలా చేస్తాయి. ఇది మానసిక అలసట, ఒత్తిడికి కారణమవుతుంది. తీయని కాఫీ తాగడం వల్ల మన మానసిక స్థితి మెరుగుపడుతుందని అంటారు. కాఫీలోని కెఫిన్ మన మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లను విడుదల చేయడానికి సహాయపడుతుంది. కాఫీ సువాసన, దాని రుచి మన మనస్సు శ్రేయస్సుకు సహాయపడుతుంది. రోజుకు రెండు లేదా మూడు కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కాఫీ అలవాటు డిప్రెషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలం. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, కాఫీని మితంగా తాగితేనే మంచిది. అతిగా తాగటం వల్ల కూడా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎక్కువ కాఫీలు తాగటం వల్ల ఆకలి మందగించేలా చేస్తుంది. నిద్ర లేమి సమస్యలను కలిగిస్తుంది. జీర్ణ సమస్యలు కనిపిస్తాయి. ఒత్తిడి పెరుగుతుంది. ఎసిడిటీ సమస్యలు వేధిస్తుంది.

## ఓర్నాయనో.. బ్రెడ్ తినే అలవాటుందా..?



## అయితే, ఆ సమస్య రావడం పక్కా అంట..

ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. మీరు క్రమం తప్పకుండా బ్రెడ్ తీసుకుంటుంటే జాగ్రత్తగా ఉండాలని.. వైట్ బ్రెడ్ చాలా సమస్యలను కలిగిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి ఇప్పుడు బ్రెడ్ అనేక రకాలుగా లభిస్తుంది. సాధారణంగా, బ్రెడ్‌లో శుద్ధి చేసిన పిండిని కలుపుతారు. వైట్ బ్రెడ్‌లో ఫైబర్ కంటెంట్ అస్సలు ఉండదు. ఇది కాకుండా, బ్రెడ్ పాతబడటం వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. ఎక్స్‌పైరి డేట్ అయిపోయిన వాటిని తినడం వల్ల పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.. అయితే.. బ్రెడ్ తినడం వల్ల మలబద్ధకం వస్తుందా? అది ఆరోగ్యానికి ఎంత మంచిది..? ప్రమాదకరం? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. బ్రెడ్ తినడం సాధారణంగా సురక్షితమని భావిస్తారు. బ్రెడ్ సులభంగా జీర్ణమవుతుందని, ఇది కడుపు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతారు. తరచుగా ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు, వారు రోటీకి బదులుగా బ్రెడ్ తినడం ప్రారంభిస్తారు. కానీ వైద్య శాస్త్రం ఈ విషయాలను సరైనవిగా పరిగణించదని నిపుణులు చెబుతున్నారు.

### బ్రెడ్ మలబద్ధకానికి కారణమవుతుంది..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తూ, బ్రెడ్‌లో దాదాపు ఫైబర్ ఉండదు. దీని కారణంగా జీర్ణవ్యవస్థ ప్రభావితమవుతుంది. ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది మలవిసర్జనను సులభతరం చేస్తుంది. ఫైబర్ లేకపోవడం వల్ల మలవిసర్జనలో ఇబ్బంది ఏర్పడుతుంది. మీరు బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తింటే, శరీరానికి తగినంత ఫైబర్ అందదు.. దీని కారణంగా ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఇబ్బంది ఏర్పడుతుంది.. మలబద్ధకం సంభవించవచ్చు. బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలహీనపడుతుంది. దీనితో పాటు, బ్రెడ్ కారణంగా అపానవాయువు, గ్యాస్, ఆమ్లత్వం సమస్య కూడా వస్తుంది.

### బ్రెడ్.. క్యాన్సర్‌కు కారణమవుతుందా?

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. బ్రెడ్ వినియోగం %-% క్యాన్సర్ పై అనేక అధ్యయనాలు జరిగాయి.. కానీ బ్రెడ్ కడుపు లేదా మరే ఇతర క్యాన్సర్ మధ్య ప్రత్యక్ష సంబంధం కనుగొనబడలేదు. బ్రెడ్ తినే వ్యక్తులు ఏదైనా ప్రత్యేకమైన క్యాన్సర్‌ను అభివృద్ధి చేయలేదు కానీ.. బ్రెడ్ ఖచ్చితంగా మలబద్ధకానికి కారణమవుతుంది.

### బ్రౌన్ బ్రెడ్ తినవచ్చా లేదా?

అల్పాహారంగా బ్రెడ్ తినే అలవాటు ఉంటే, బ్రెడ్ ఎంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ మాన్సి అంటున్నారు. వైట్ బ్రెడ్ కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ తినవచ్చు. బ్రౌన్ బ్రెడ్ పిండితో తయారు చేయబడింది.. ఇది తగినంత ఫైబర్ కలిగి ఉంటుంది. బ్రౌన్ బ్రెడ్ తినడం ద్వారా, శరీరానికి తగినంత ఫైబర్ లభిస్తుంది.. ఆహారం జీర్ణం కావడం సులభం అవుతుంది.

## చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు



వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.

శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.









శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.

## ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?







ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి




వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం



లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.




అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట.

## స్టార్ హెూటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!

నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హెూటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?



### చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

**ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం**

### తెల్ల టోపీ చరిత్ర:

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**

### ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

**మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!**

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.

# బీచ్‌లో అందాల వింక్ బ్యూటీ షో



మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గత ఐదు ఏళ్లుగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంది. ఒరు ఆదార్ లవ్ సినిమాలో ఈ అమ్మడు పేల్చిన ముద్దు గన్ కుర్రాళ్ల గుండెల్లో తూట్లు పొడిచింది. ఇక ఈ అమ్మడు కొంటెగా కన్ను గీటడంతో ఆ భాష.. ఈ భాష అని తేడా లేకుండా ప్రతి ఒక్క భాషకు చెందిన కుర్రాళ్లు గిలగిల కొట్టుకున్నారు. అందాల ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్ ఆ రెండు పనులతో ఒక్కసారిగా ఫేమస్ అయింది. దాంతో సినిమాల్లో ఆఫర్లు కూడా వచ్చాయి. కానీ ప్రియా ప్రకాష్ వారియర్‌కి ఆశించిన స్థాయిలో సక్సెస్ లు దక్కలేదు. దాంతో ఆఫర్లు సైతం ఎక్కువ రాలేదు.సోషల్ మీడియా ద్వారా వచ్చిన గుర్తింపుతో ఈ అమ్మడు ఒక మోస్తరు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకున్నా అవి పెద్దగా ఈ అమ్మడి కెరీర్‌ను నిలబెట్టలేక పోయాయి. అయినా కూడా ఈ అమ్మడు ఇండస్ట్రీలో కొనసాగడంకు కారణం సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే ఫోటోలు, వీడియోలు అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా ప్రియా ప్రకాష్ వారియర్‌ను సినిమాల్లో చూడటం కంటే ఇలా ఇన్‌స్టాగ్రామ్‌లో అందాల ఆరబోత ఫోటోల్లో చూడటం ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. తాజాగా ఈమె బీచ్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. బీచ్‌లో అందాలు ఆరబోస్తున్న ఈ అమ్మడు ఆకట్టుకుంది.సాధారణంగానే ముద్దుగుమ్మలు బీచ్‌లో అందంగా కనిపిస్తూ ఉంటారు. అలాంటిది ప్రియా ప్రకాష్ వారియర్ మినీ స్కర్ట్ ధరించి, ఒక మోస్తరు బికినీ మాదిరిగా ఉన్న ఔట్ ఫిట్‌లో చూపరులను అలరించింది. ఆకట్టుకునే అందంతో పాటు, ముద్దుగుమ్మ స్టైలిష్ గా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం వల్ల ఫోటోలు కాస్త వైరల్ అయ్యాయి. ప్రియా ప్రకాష్ వారియర్ స్కిన్ షో చేయడం కొత్తేం కాదు. అయినా కూడా ఈ ఫోటోలు ఆమె అందంగా కనిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సారి ఇంకాస్త ఎక్కువ అందంగా అనిపించే విధంగా సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ప్రియా ప్రకాష్ వారియర్ ఇంత అందంగా ఉన్నా లక్ కలిసి రావడం లేదు.ఈ అమ్మడికి అందాల ఆరబోత చేసే ఆసక్తి ఉన్నా సినిమాల్లో ఎక్కువగా ఆ అవకాశాలు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు అయినా ప్రియా ప్రకాష్ వారియర్‌కి ఆఫర్లు రావాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. ఇలాంటి ఫోటో షూట్స్‌ను కంటిన్యూ చేస్తే కచ్చితంగా ముందు ముందు అయినా ఈమెకు ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం ముద్దుగుమ్మ ఒక మలయాళ సినిమాను చేస్తుంది. మరో వైపు తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. త్వరలోనే ఈ అమ్మడి సినిమా వచ్చి విజయాన్ని సొంతం చేసుకుని మరిన్ని ఆఫర్లు దక్కించుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## గంటన్నర 'స్టోలెన్'.. మస్ట్ వాచ్ బుల్ మూవీ!




ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో ఎప్పటికప్పుడు కొత్త కంటెంట్ స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. అందులో ఈ వారం విడుదలైన సినిమాల్లో స్టోలెన్ అనే మూవీ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో ఎప్పటికప్పుడు కొత్త కంటెంట్ స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. అందులో ఈ వారం విడుదలైన సినిమాల్లో స్టోలెన్ అనే మూవీ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న ఆ చిత్రం కోసం ఇప్పుడు అంతా మాట్లాడుకుంటున్నారు. మరి ఆ మూవీ గురించి తెలుసుకుందాం. అభిషేక్ బెనర్జీ, శుభం, మియా మేల్జర్ లీడ్ రోల్స్ లో నటించిన స్టోలెన్ మూవీకి కరణ్ తేజ్ పాల్ దర్శకత్వం వహించారు. 93 నిమిషాల రన్ టైమ్ తో కొన్ని నిజ జీవిత ఘటనల ఆధారంగా తెరకెక్కించారు. ఓ చిన్న పాప కిడ్నాప్, అందులో అనుకోకుండా ఇరుక్కునే ఇద్దరు అన్నదమ్ముల చుట్టూ మూవీ అంతా తిరుగుతుంది. ఒక్క రాత్రిలోనే సినిమా అంతా అయిపోయినట్టు అనిపిస్తుంది.ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్ గా రూపొందిన స్టోలెన్ మూవీ ప్రస్తుతం హిందీలో అందుబాటులో ఉంది. హిందీ ఆడియో, ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ తో ఉన్న సినిమా మస్ట్ వాచ్ అని అంతా చెబుతున్నారు. ప్రతి సీన్ కు ఓ ట్విస్ట్ ఉందని, ఎక్కడ బోర్ కొట్టని కాన్సెప్ట్ తో మూవీ ఇంట్రెస్టింగ్ గా ఉందని అంటున్నారు. మస్ట్ వాచ్ అంటూ రికమండ్ చేస్తున్నారు. నెమ్మదిగా ఇన్వెస్టిగేటివ్ డ్రామా నుంచి ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ గా మారుతుందని రివ్యూ ఇస్తున్నారు. ముఖ్యంగా క్యాస్టింగ్ అందరూ అద్భుతంగా నటించారని కొనియాడుతున్నారు. కరణ్ తేజ్ పాల్ డైరెక్షన్ చాలా బాగుందని అంటున్నారు. అయితే ఆయనకు ఇదే తొలి సినిమా కావడం గమనార్హం. గ్రిప్పింగ్ నెరేషన్ తో సినిమాను తెరకెక్కించారు. సరోగసీ, పిల్లల కిడ్నాపింగ్ ఘటనల ఆధారంగా తీసిన సినిమాలో ఎక్కడా అనవసరమైన సీన్స్ పెట్టలేదని చెప్పాలి. తక్కువ రన్ టైమ్.. ఎక్కువ క్వాలిటీతో ఇంట్రెస్టింగ్ గా సినిమాను రూపొందించి ఇప్పుడు ప్రశంసలు అందుకుంటున్నారు. థ్రిల్లర్ మూవీ అయినా ఎమోషన్స్ ఫుల్ గా ఉన్నాయని చెబుతున్నారు. స్టోరీ లైన్ ఏంటంటే.. ఓ చిన్న ఊరి రైల్వే స్టేషన్ లో నిద్రిస్తున్న మహిళ పక్కన ఉన్న చిన్నారిని ఎత్తుకుపోతారు. ఆ మహిళకు సహాయం చేయాలనుకునే ఇద్దరు సోదరులు ఆ కేసులో ఇరుక్కుంటారు. వాళ్లే కిడ్నాప్ చేశారని అంతా భావించి టార్గెట్ చేస్తారు. అసలు వారెలా తప్పించుకున్నారు? కిడ్నాప్ ఎవరు చేశారు? చివరకు ఏం జరిగిందనేది? స్టోలెన్ సినిమా.

## శ్రీనువైట్ల మరీ అంత పిసినారి కాదు!



ఒకప్పుడు శ్రీనువైట్ల డైరెక్టర్ గా ఓ వెలుగు వెలిగిన సంగతి తెలిసిందే. వెంకీ ఢీ రెడీ% దూకుడు లాంటి ఎన్నో హిట్ సినిమాలందించారు. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ లాంటి సీనియర్ హీరోలకు హిట్ సినిమా లు అందించిన ఘనత ఆయన సొంతం. అయితే కొంత కాలంగా అతడి సినిమాలు సరిగ్గా ఆడ లేదు. బాక్సాఫీస్ వద్ద రొటీన్ సినిమాలుగా తేలిపోతున్నాయి. దీంతో అవకాశాలు కూడా తగ్గాయి. గత సినిమా విశ్వం కూడా సరిగ్గా ఆడలేదు.అయినా వైట్లకు మైత్రీమూవీ మేకర్స్ లో ఓ ఛాన్స్ వచ్చింది. అందులో హీరో ఎవరు ? అన్నది ఇంకా కన్ఫమ్ కాలేదు. ఇక డైరెక్టర్ గా వైట్ల బాగానే సంపాదించాడు. ఈ నేపథ్యంలో అతడు బాగా రిచ్ అంటూ వైరల్ అవుతుంది. 2000 కోట్ల అస్తిపరుడు అంటూ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఈ విషయాన్ని ఆయన ఖండించారు. తానేమి అంత ఆస్తి పరుదుని కాదన్నారు. అలాగే సినిమాల ద్వారా సంపాదించిన డబ్బు ఏది వృద్దా ఖర్చు చేయలేదన్నారు.తన కష్టమంతా భూముల మీద పెట్టుబడిగా పెట్టినట్ల తెలిపారు. వ్యాపారాలు చేసే తెలివి తేటలు తనకు లేవని తీస్తే సినిమా తీయడం లేదంటే ఉన్న డబ్బుతో ఆస్తులు కొనడం తప్ప మరో మార్గం లేదన్నారు. కొన్న భూముల రేట్లు ఇప్పుడు బాగా పెరిగాయన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎలాంటి చెడు అలవాట్లు లేవు అన్నారు. డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉంటాను. అలాగని పిసినారిని అనుకోవద్దు.అవసరమైన చోట డబ్బు ఖర్చు పెడతానన్నారు. కానీ డబ్బు ముఖ్యమా? సినిమాలు ముఖ్యమా? అంటే సినిమాలు ముఖ్యం అన్నారు. ఆ సినిమా లేకపోతే ఇప్పుడు నా దగ్గర డబ్బులుండేవి కాదు. అదంతా నాకు ఇండస్ట్రీ ఇచ్చింది.

## మందు ముక్క రోజుకు 200 సిగరెట్లు.. లెజెండరీ నటుడి అలవాట్లు!



ఈ బాలీవుడ్ లెజెండ్ మద్యం లేనిదే జీవించలేదు. రోజుకు 200 సిగరెట్లు కాలుస్తాడు. మాంసం లేనిదే ముద్ద దిగదు. ఈ బాలీవుడ్ లెజెండ్ మద్యం లేనిదే జీవించలేదు. రోజుకు 200 సిగరెట్లు కాలుస్తాడు. మాంసం లేనిదే ముద్ద దిగదు. అయితే అదంతా ఒకప్పుడు. ఇప్పుడు అతడు శాఖాహారి. విదేశాలకు వెళ్లినప్పుడు ప్రయాణాల్లో వెజిటబుల్ ఆహారం దొరక్కపోతేనే నాన్ వెజ్ తినాల్సి వస్తోందని చెప్పారు. ఒకప్పటి తన అలవాట్ల గురించి గుర్తు చేసుకున్న అమితాబ్ బచ్చన్ పాత ఇంటర్వ్యూ ఒకటి ఇంటర్నెట్ లో వైరల్ అవుతోంది. ఈ ఇంటర్వ్యూలో లెజెండరీ నటుడు ఆశ్చర్యం కలిగించే వ్యక్తిగత అలవాట్ల గురించి ఓపెనయ్యారు. అసలు ఈ అలవాట్లు ఎవరు మాన్పించారు? అంటే.. జీవించడం కోసం పరిస్థితులు తనను అలా మార్చాయని మాత్రమే అమితాబ్ చెప్పారు. తనకు తానుగా మానేయలేదు.. పరిస్థితులు మాన్పించాయని అన్నారు. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ నేడు తన క్రమశిక్షణ, నిరాడంబరమైన జీవనశైలికి ప్రశంసలు అందుకుంటున్నారు. కానీ అమితాబ్ బచ్చన్ ఒకప్పుడు చాలా భిన్నమైన జీవితాన్ని గడిపారు. 1980లో ఇండియా టుడేకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ తన పాత అలవాట్ల గురించి చెబుతూ.. బాగా సిగరెట్లు కాల్చడం, క్రమం తప్పకుండా మద్యం సేవించడం, మాంసం తినడం వంటివి ఉన్నాయని అన్నారు. ఇప్పుడు మందు తాగను. మాంసం తినను. సిగరెట్లు కాల్చను... ఇది మతపరమైన సమస్య కాదు.. కానీ అభిరుచికి సంబంధించిన విషయం! అని అన్నారు. నేను మాంసం తినేవాడిని, మద్యం తాగేవాడిని, పొగ త్రాగేవాడిని, కానీ నేను అవన్నీ వదులుకున్నాను! అని అన్నారు. మతం కోసం ఈ పని చేయలేదు. ఆచరణాత్మక సవాళ్ల నుండి ఈ మార్పు వచ్చింది.. అని తెలిపారు. తన తల్లి తేజీ, భార్య జయాబచ్చన్ మాంసాహారాన్ని ఆస్వాధిస్తారని, తిండి విషయమై గొడవలేవీ ఉండవని అన్నారు. అయితే తన తండ్రి, ప్రముఖ రచయిత హరివంశ్ రాయ్ బచ్చన్ జీవితాంతం శాఖాహారిగా ఉన్నారు. కలకత్తాలో ఉన్నప్పుడు తాను రోజుకు 200 సిగరెట్లు కాల్చానని అమితాబ్ అంగీకరించడం షాకిచ్చింది. బొంబాయికి వచ్చాక మానేశాను. నేను కూడా అతిగా తాగాను.. కానీ కొన్ని సంవత్సరాల క్రితం నాకు తాగుడు అవసరం లేదని గ్రహించానని తెలిపారు. విదేశాలలో షూటింగ్ చేస్తున్నప్పుడు శాఖాహార ఆహారాన్ని కనుగొనడం చాలా సవాలుగా ఉంటేనే మాంసాహారాన్ని తినాల్సి వస్తోంది. ఇకపై అలవాట్లు నన్ను ప్రభావితం చేయవు అని అమితాబ్ అన్నారు. తాను కోపాన్ని తగ్గించుకున్నానని అన్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే తదుపరి బిగ్ బి కల్కి సీక్వెల్ లో నటించనున్నారు.

## స్నేహితురాలిని సూపర్ హీరోని చేసాడు!




త న

స్నేహితురాలి కోసం నిర్మాత అయ్యాడు. అంతేకాదు తన స్నేహితురాలిని సూపర్ హీరో (సూపర్ ఉమెన్) గా చూపించేందుకు భారీగా డబ్బును ఖర్చు చేస్తున్నాడు. స్నేహం కోసం అతడు చేస్తున్నది అంతా ఇంతా కాదు. ప్రస్తుతం మాలీవుడ్ లో దీని గురించి ఆసక్తికరంగా ముచ్చటించుకుంటున్నారు. ఆ హీరో ఎవరో కాదు.. ట్యాలెంటెడ్ యంగ్ హీరో దుల్కార్ సల్మాన్. మమ్ముట్టి నటవారసుడు. ఆ హీరోయిన్ ఎవరో కాదు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన ప్రియదర్శిని. మలయాళ దిగ్గజ దర్శకుడు ప్రియదర్శన్ వారసురాలు.ఫ్రెండు ప్రియదర్శినిని సూపర్ ఉమెన్ గా ఆవిష్కరించేందుకు దుల్కార్ సల్మాన్ చాలా సాహసం చేస్తున్నాడు. స్నేహమంటే ఇదేనని నిరూపించేందుకు అతడు చాలా డబ్బును రిస్క్ చేస్తున్నాడు. పెద్ద బడ్జెట్ ని ఖర్చు చేస్తున్నాడు. మమ్ముట్టి కుమారుడు, ప్రియదర్శన్ కుమార్తె స్నేహం ఇండస్ట్రీలో ఎల్లప్పుడూ చర్చనీయాంశం. ఇప్పుడు కూడా అతడు స్నేహితురాలి కోసం చేస్తున్న సాహసం గురించి ఆసక్తికరంగా ముచ్చటించుకుంటున్నారు. ప్రాజెక్ట్ వివరాల్లోకి వెళితే.. ఆసక్తికర విషయాలు తెలిసాయి.ఇటీవలే 'లోకా – చాప్టర్ వన్: చంద్ర' అనే సినిమాని దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌లో దుల్కార్ ప్రారంభించాడు. ఇందులో ప్రియదర్శిని సూపర్ లేడీగా నటిస్తుంది. ఇది లార్జర్ దేన్ లైఫ్ పాత్ర. తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్ ని కూడా విడుదల చేయగా ప్రియదర్శిని లుక్ కి మంచి స్పందన లభించింది. డొమినిక్ అరుణ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కె. గఫూర్ ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కళ్యాణి తన కెరీర్‌లో మొదటిసారిగా సూపర్ హీరో పాత్రను పోషిస్తోంది. లోకా అనే పూర్తి స్థాయి మలయాళ సూపర్ హీరో సినిమాటిక్ విశ్వానికి నాంది పలికామని, ఇందులో వరుసగా సినిమాలు చేస్తామని నిర్మాత దుల్కార్ చెప్పాడు.

## ఖైదీ 2 లో స్వీటీ అనుష్క లేడీ డాన్!



ఎల్ సీయూలో భాగంగా లోకేష్ కనగరాజ్ ఖైదీ 2కి సన్నాహాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. కూలీ రిలీజ్ అనంతరం పూర్తి స్థాయిలో ఖైదీ 2 పనుల్లోనే నిమగ్నమవుతాడు. అటు కార్తీ కూడా రెడీ అవుతున్నాడు. చేతిలో ఉన్న ప్రాజెక్ట్ లన్ని పూర్తి చేసుకుని రెడీగా ఉండమని సూచించాడు లోకేష్. ఖైదీ 2 పట్టాలెక్క డానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఈసినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు.ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుంది. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా యాడ్ అవుతాయి. అందులఎక్కువగా మేల్ రోల్స్ హైలైట్ అవుతుంటాయి. గత చిత్రాల్లో ఆ పాత్రలను మాత్రమే హైలైట్ చేసాడు. అయితే ఖైదీ 2 లో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతుంది.అదే నిజమైతే ఖైదీ 2 పై అంచనాలు ఇంకా పెరిగిపోతాయి. డాన్ గాళ్ ఫ్రెండ్ గా నటించిన అనుభవం అనుష్కకు ఉంది. బిల్లా చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ వెర్షన్ లో కూడా అనుష్క యధావిధిగా ఆ పాత్ర పోషించింది. కెరీర్ ఆరంభంలో నటించిన సూపర్ చిత్రంలోనూ సూపర్ లేడీగా కనిపించింది. కాబట్టి ఇలాంటి పాత్రలు స్వీటికి కొత్తేం కాదు. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటుంది.పాత్ర రగ్గడ్ గా..రఫ్ గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. మేల్ అయినా..ఫీమేల్ అయినా వాళ్ల నుంచి తనకు కావాల్సిన ఔట్ పుట్ పర్ఫెక్ట్ గా తీసుకుంటాడు. అందుకోసం అనుష్క అద నంగా కష్టపడాల్సి ఉంటుంది. లోకేష్ డెన్ లోకి ఎంటర్ అయితే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసు కుంటుంది. ఇది పాన్ ఇండియా చిత్రం కాబట్టి మిగతా భాషల్లోనూ అవకాశాలొస్తాయి.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.